


# మందిర అనుభవము

***దేవుని ఉన్నతమైన నామమునకు మహిమ కలుగును గాక!***

**మూల వాక్యము:-**

**లేవి 26:11** నా మందిరమును మీ మధ్య ఉంచెదను; మీ యందు నా మనస్సు అసహ్యపడదు

**ఇశ్రాయేలు పరిశుద్ధ దేవుడు తన పరిశుద్ధ మందిరాన్ని తన ప్రజల మధ్య ఉంచుతానని సెలవిచ్చారు. దేని నిమిత్తము ఆయన మందిరము ప్రజల మధ్య ఉంచబడిందో వాక్యములో చూద్దాం...**

- **మందిరము – బలులు అర్పించు స్థలము (స్తోత్ర బలులు) :**

**2 దిన 7:12** అప్పుడు యెహోవా రాత్రియందు సొలొమోనునకు ప్రత్యక్షమై యీలాగు సెలవిచ్చెనునేను నీ విన్నపము నంగీకరించి **యీ స్థలమును నాకు బలులు అర్పించు మందిరముగా కోరుకొంటిని**.

- **మందిరము సమస్త జనులకు ప్రార్థన మందిరము :**

**Isaiah(యెషయా గ్రంథము) 56:7-** నా ప్రార్థన మందిరములో వారిని ఆనందింపజేసెదను నా బలిపీఠముమీద వారర్పించు దహనబలులును బలులును నాకు అంగీకారములగును**నా మందిరము సమస్తజనులకు ప్రార్థనమందిరమన బడును.**

**మత్తయి 21:13** **నా మందిరము ప్రార్థన మందిరమనబడును** అని వ్రాయబడియున్నది, అయితే మీరు దానిని దొంగల గుహగా చేసెడివారనెను.

**Mark(మార్కు సువార్త) 11:17**- మరియు ఆయన బోధించుచు **నా మందిరము సమస్తమైన అన్యజనులకు ప్రార్థన మందిరమనబడును** అని వ్రాయబడలేదా? అయితే మీరు దానిని దొంగల గుహగా చేసితిరనెను.




**యెహోవా దేవుడు నా మందిరము పరిశుద్ధ మందిరము, ప్రార్థనా మందిరము, బలులు(స్తోత్ర) అర్పించు స్థలము అని చెబుతున్నారు. అలాంటి మందిరము పట్ల మన భాద్యత ఏమిటో,ఎలాంటి భయభక్తులు కలిగి ఉండాలో  వాక్యములో గమనిద్దాం...**

1. **మందిరములో నివసించాలన్న కోరిక కలిగి యుండాలి:**

**Psalms(కీర్తనల గ్రంథము) 27:4-** యెహోవాయొద్ద ఒక్క వరము అడిగితిని దానిని నేను వెదకుచున్నాను. యెహోవా ప్రసన్నతను చూచుటకును ఆయన ఆలయములో ధ్యానించుటకును నా జీవితకాలమంతయు నేను యెహోవా మందిరములో నివసింప గోరుచున్నాను.

2. **మందిరమందు నివసించే ధన్యత సంపాదించుకోవాలి :**

**కీర్తన 84:4** నీ మందిరమునందు నివసించువారు ధన్యులు వారు నిత్యము నిన్ను స్తుతించుదురు

3. **మందిరములో రాత్రి నిలుచుండి యెహోవాను సన్నుతించాలి:**

**కీర్తన 134:1** యెహోవా సేవకులారా, యెహోవా మందిరములో రాత్రి నిలుచుండువార లారా, మీరందరు యెహోవాను సన్నుతించుడి.

4. **మందిర ఆవరణములను చూడవలలెనన్న ఆశ ప్రాణము సొమ్మసిల్లేంత వరకు కలిగి ఉండాలి:**

**కీర్తన 84 :2**  యెహోవా మందిరావరణములను చూడవలెనని నా ప్రాణము ఎంతో ఆశపడుచున్నది అది సొమ్మ సిల్లుచున్నది జీవముగల దేవుని దర్శించుటకు నా హృదయమును నా శరీరమును ఆనందముతో కేకలు వేయు చున్నవి.

5. **మందిర ఆవరణములో నిలుచుండి యెహోవాను స్తుతించాలి:**

**కీర్తన 135:2**  యెహోవా మందిరములో మన దేవుని మందిరపు ఆవరణములలో నిలుచుండు వారలారా, యెహోవాను స్తుతించుడి.

6. **మందిర సేవ ప్రతి ఒక్కరు వారి శక్తి మేరకు చేయాలి:**

**సంఖ్యా 16:9** తన మందిరసేవచేయుటకు యెహోవా మిమ్మును తనయొద్దకు చేర్చుకొనుటయు మీరు సమాజము ఎదుట నిలిచి వారు చేయవలసిన సేవ చేయునట్లు ఇశ్రాయేలీయుల దేవుడు ఇశ్రాయేలీయుల సమాజములోనుండి మిమ్మును వేరు పరచుటయు మీకు అల్పముగా కనబడునా?




**7. మందిరములో నాటబడి వర్ధిల్లాలి:**

**కీర్తన 92:13** యెహోవా మందిరములో నాటబడినవారై వారు మన దేవుని ఆవరణములలో వర్ధిల్లుదురు.

8. **మందిరములో నాటబడి పచ్చని ఒలీవ చెట్టు వలె ఎదగాలి:**

**కీర్తన 52:8** నేనైతే దేవుని మందిరములో పచ్చని ఒలీవ చెట్టువలెనున్నాను నిత్యము దేవుని కృపయందు నమ్మికయుంచుచున్నాను

9. **మందిరమును భద్రపరచాలి:**

**2 రాజులు 11:6** ఒక భాగము సూరు గుమ్మముదగ్గర కాపు చేయవలెను, ఒక భాగము కాపు కాయువారి వెనుకటి గుమ్మమునొద్ద ఉండవలెను, ఈ ప్రకారము మందిరమును భద్రపరచుటకై మీరు దానిని కాచుకొని యుండవలెను.

**10. మందిరమును బాగు చేయాలి:**

**2 రాజులు 12:6** అయితే యోవాషు ఏలుబడిలో ఇరువది మూడవ సంవత్సరమువరకును యాజకులు మందిరము యొక్క శిథిలమైన స్థలములను బాగుచేయకయే యుండిరి గనుక

**పైన చెప్పబడిన అనుభవాలలోకి మనము వచ్చినట్లయితే మనము పొందుకొనే ఆశీర్వాదాలు ఏమిటో వాక్యములో చూద్దాం....**

a. **మందిరములో ఆహారము – విస్తారమైన దీవెనలు:**

**మలాకి 3:10** నా మందిరములో ఆహారముండునట్లు పదియవభాగమంతయు మీరు నా మందిరపు నిధిలోనికి తీసికొనిరండి; దీని చేసి మీరు నన్ను శోధించినయెడల నేను ఆకాశపువాకిండ్లను విప్పి,పట్టజాలనంత విస్తారముగా దీవెనలు కుమ్మరించెదనని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చు చున్నాడు.

b. **మందిరములో మేలు - తృప్తి ఉంది:**

**కీర్తన 65:4** నీ ఆవరణములలో నివసించునట్లు నీవు ఏర్పరచుకొని చేర్చుకొనువాడు ధన్యుడు నీ పరిశుద్ధాలయముచేత నీ మందిరములోని మేలుచేత మేము తృప్తిపొందెదము

c. **మందిరములో సమృద్ధి - సంతృప్తి ఉంది :**

**Psalms(కీర్తనల గ్రంథము) 36:8-** నీ మందిరముయొక్క సమృద్ధివలన వారు సంతృప్తి నొందుచున్నారు. నీ ఆనంద ప్రవాహములోనిది నీవు వారికి త్రాగించు చున్నావు.




d. **మందిరములో ఆనందం అనుభవిస్తాం:**

**యెషయా 56:7** నా ప్రార్థన మందిరములో వారిని ఆనందింపజేసెదను నా బలిపీఠముమీద వారర్పించు దహనబలులును బలు లును నాకు అంగీకారములగును నా మందిరము సమస్తజనులకు ప్రార్థనమందిరమన బడును.

e. **మందిరములో దేవుని మహిమ పొందుకుంటాం :**

**హగ్గయి 2:7** నేను అన్యజనులనందరిని కద లింపగా అన్యజనులందరి యొక్క యిష్టవస్తువులు తేబడును; నేను ఈ మందిరమును మహిమతో నింపుదును; ఇదే సైన్యములకు అధిపతియగు యెహోవా వాక్కు.

❖ **ఆత్మ సంబంధమైన మందిరము:**

**1 పేతురు 2:5** యేసుక్రీస్తుద్వారా దేవునికి అనుకూలము లగు ఆత్మసంబంధమైన బలులనర్పించుటకు పరిశుద్ధయాజ కులుగా ఉండునట్లు, మీరును సజీవమైన రాళ్లవలెనుండి ఆత్మ సంబంధమైన మందిరముగా కట్టబడుచున్నారు.

## హెచ్చరిక :

**ప్రసంగి 5:1** నీవు దేవుని మందిరమునకు పోవునప్పుడు నీ ప్రవర్తన జాగ్రత్తగా చూచుకొనుము; బుద్ధిహీనులు అర్పించు నట్లుగా బలి అర్పించుటకంటె సమీపించి ఆలకించుట శ్రేష్ఠము; వారు తెలియకయే దుర్మార్గపు పనులు చేయుదురు.

ఇలాంటి పరిశుద్ధ మందిరాలు అనేకము ఈనాడు రాజకీయాలకు నిలయమై పోయాయి. అనేకచోట్ల గొడవలు జరుగుతున్నాయి. ఆ గొడవలు కాస్త పెద్దవై పోలీసు స్టేషన్లు, కోర్టులకి వెళ్తున్నాయి.అన్యులకు మన మందిరాల పట్ల వున్న భయము భక్తిని మనమే పోగొట్టి మన మందిరాలను అసహ్యించుకునేలా చేస్తున్నాము. పదవీ కాంక్ష,స్వార్థము,అహము,లాభాపేక్ష,బంధుప్రీతి ఇవన్నీ మన మందిరాలు పాడుకావడానికి ప్రధాన కారణాలు. నాదని దేవునిచే చాటబడిన ఈ మందిరము మీ దృష్టికి దొంగల గుహాయైనదా అని యెహోవా దేవుడు ప్రశ్నించడం,శాంతమూర్తి అయినటువంటి యేసుక్రీస్తు తానే స్వయంగా కొరడాలు చేసి మందిరములో నుండి దొంగలను(వర్తకులను) వెళ్లగొట్టిన సందర్భాన్ని మనము జ్ఞాపకము చేసుకోవాలి,"జెకర్యా 14:21" లో ఆ దినమున కనానీయుడు(వర్తకుడు) ఇకను సైన్యములకు అధిపతియగు యెహోవా మందిరములో ఉండడు అనే ప్రవచన నెరవేర్పు దినాల కోసం మనము ప్రార్థిద్దాం,ఎదురుచూద్దాం.




విశ్వాసిగా మందిరము పట్ల భయము-భక్తి, ఆశ-ఆసక్తి, వాంఛ-కాంక్ష, ప్రేమ-ప్రయాస కలిగి ఉండాలి.

ఈ రోజు అన్యులు కూడా మన మందిరాలలో కర్చీఫ్లు, ప్రేయర్ ఆయిల్స్, క్రైస్తవ సాహిత్యము అమ్మటము చూసి ఇవి పరిశుద్ధ మందిరాలు కాదు, ఇవి వ్యాపార కేంద్రాలు, "మత్తయి 10 : 8" లో ఉచితముగా పొందితిరి; ఉచితముగా ఇయ్యుడి అని బైబిలులో ఉంటే ప్రతీది వీరు అమ్ముతున్నారని మనపై సాక్ష్యము పలుకుతున్నారు. దయచేసి అమ్మటం మానేయండి, ఉచితంగా ఇవ్వటం నేర్చుకోండి. ఈ ప్రక్రియ ఈ లెంట్ దినాలలోనే ప్రారంభించి ఎప్పటికీ కొనసాగించండి.

ఈ Lent కాలంలో మనం ఇండ్లలో ఉండి fastings చేయటం కంటే మందిరాలలో ఉండి రోజంతా పాటలు పాడుతూ, వాక్యం చదువుతూ, వాక్యం వింటూ, ధ్యానిస్తూ, ప్రార్థిస్తూ, దేవుని పని చేస్తూ ఉంటే అదో చిన్ని పరలోకానుభవం కదూ .

కాపరులు మందకు ఈ 40 రోజులకు కావలసిన భోజన తదితర సదుపాయాలు ఏర్పాటు చేసి మందిరములో నివసించటం విశ్వాసులకు, ప్రత్యేకించి యవ్వనస్తులకు నేర్పించాలి. ఇలా చేయడం వల్ల సహవాసబలం పెరుగుతుంది. సహవాసం బలపడి విస్తరిస్తుంది . మీ మందిరాలు అలా మహిమ మందిరాలుగా మార్చబడటానికి మేము నిత్యం దేవుని సన్నిధిలో ప్రార్థిస్తున్నాము .

**అట్టి కృప పరిశుద్ధాత్ముడు మనకందరికి దయచేయును గాక..... ఆమెన్.**